# భరతముని ఆదర్శ వనితలు వీరే



జి.కమలాంజలి



ఐపిఎస్ అధికారిణి సుమతి

**మదనపల్లె, జనవరి4 ప్రభాతవార్త**

భరతముని ఆర్ట్స్ అకాడమీ ఆదర్శ వనితలను ఎంపిక చేసినట్టు ప్రకటించారు. అకాడమీతరపున రాష్ట్రస్థాయిలో ఇచ్చే అవార్డుల్లో భాగంగా ఆదర్శ వనిత అవార్డులకు నలుగురిని ఎంపిక చేసినట్టు అకాడమీ నిర్వాహకులు మునికృష్ణారెడ్డి గురువారం తెలిపారు. ఆదర్శ వనితలుగా ఎంపికైన వారిలో వుయ్ ఫర్ ఆల్ సంస్థలో కార్యనిర్వాహక సభ్యురాలిగా శ్వాస సంస్థ నిర్వాహకరాలైన గడ్డం కమలాంజలి, చిక్కడపల్లె ఎసిపిగా పనిచేస్తున్న బి.సుమతి, న్యూమరాలజిస్ట్, వాస్తు జ్యోతిష్య ప్రవీణురాలు పద్మజారాణి, బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న నదియా, ఆయుర్వేద రంగంలో విశేష కృషి చేస్తున్న గాయిత్రీ దేవిలను ఆదర్శ మహిళలుగా ఎంపిక చేసినట్టు తెలిపారు. వీరిలో కమలాంజలి విద్యావంతురాలు కాకపోయినా ప్రఖ్యాత వనితల స్పూర్తితో పయనిస్తోంది. ఐపిఎస్ అధికారిణి అయిన సుమతి నిజాయితీ పోలీస్ అధికారిణిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. పద్మజారాణి రచయిత్రిగానే కాక ఆంధ్ర విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. పలు పరిశోధనలు చేస్తున్నారు. నదియా యోగశాస్త్రంలో 108 రకాల ఆసనాలు వేయడంతో పాటు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. గాయత్రీదేవి. గత 22ఏళ్ళుగా హైదరా బాద్, చెన్నై, ముంబయ్ నగరాల్లో ఆయుర్వేద వైద్యం నిర్వహిస్తున్నారు.

దీనికి సంబంధించిన పాఠ్య పుస్తకాలను కూడా ఆమె రచించారు. వీరి ప్రతిభా విశేషాల ఆదారంగా ఆదర్శ వనితలుగా ఎంపిక చేశామని వీరికి అవార్డులు ఇవ్వనున్నామని నిర్వాహకులు తెలిపారు.



కుమారి నదియా



పద్మజారాణి



డాక్టర్ గాయత్రీదేవి